

డిసిసి అధ్యక్షుడు అంబటి తొలగింపు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి కృష్ణారావును తొలగిస్తున్నట్లు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రకటించారు. ఈమేరకు పిసిసి కార్యాలయం నుంచి బుధవారం ప్రకటన విడుదల చేశారు. కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు పలు ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని, వీటిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టగా నిర్ధారణ అయిందని ప్రకటనలో పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి పార్టీ నియమావళికి విరుద్ధంగా ఇటువంటి దుర్వినియోగానికి పాల్పడడం నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కృష్ణారావును తొలగిస్తున్నట్లు స్పష్టం చేశారు. క్రమశిక్షణా చర్యలపై మరింత లోతుగా విచారణ చేయించాల్సిందిగా క్రమశిక్షణా సంఘాన్ని ఆదేశించినట్లు తెలిపారు.

- **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికుల కన్నెర్ర**
- **ర్యాలీలు, నిరసనలతో హోరెత్తిన సమ్మె**
- **బ్యాంకు ఉద్యోగుల గైర్హాజరుతో సేవలకు అంతరాయం**
- **పారిశ్రామిక రంగంపై ప్రభావం చూపిన కార్మికుల సమ్మె**

సార్వత్రిక సమ్మె సక్సెస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, విలేకరుల యంత్రాంగం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మికులు బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. సమ్మె విజయవంతానికి సమస్త కార్మిక లోకం కదిలింది. వేల గొంతుకలు ఒక్కటై నినాదాలతో హోరెత్తించారు. ఐకమత్యంతో సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికను పంపారు. కార్మికుల సమ్మెతో పారిశ్రామిక రంగంపై ప్రభావం పడింది. సమ్మెలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు భాగస్వామ్యమయ్యారు. బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బిఇఎఫ్ఐ) ఆధ్వర్యాన ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడం సేవలకు అంతరాయం ఏర్పడింది. బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, పోస్టల్, బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన పెన్షనర్లు సైతం గళమెత్తారు. సమ్మె సందర్భంగా నిర్వహించిన ర్యాలీలు, ధర్నా కార్యక్రమాల్లో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ (న్యూడెమొక్రసీ), సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీలకు చెందిన నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు.

శ్రీకాకుళం నగరంలో సమ్మె సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక డైమండ్ పార్కు వద్దకు ఉదయం తొమ్మిది గంటలకే కార్మికులు పెద్దఎత్తున చేరుకున్నారు. వారికి సంఘీభావంగా ఉద్యోగులు, ఉపాధ్యాయలు సంఘీభావం తెలిపేందుకు వచ్చారు. వీరంతా ఎర్ర జెండాలను చేతబూని ర్యాలీగా బయలుదేరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలంటూ ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక విధానాలు ర్యాలీ పొడవునా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. జిటి రోడ్డు, ఏడురోడ్ల కూడలి, హెడ్‌పోస్టాఫీస్ వరకు సాగింది. అనంతరం సభ నిర్వహించారు.

హక్కులపై దాడిని తిప్పికొట్టాలి : కార్మిక సంఘాల నాయకులు

కార్మికుల హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడిని కార్మికులంతా ఐక్యంగా తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ టి.ప్రకాష్, ఎఐటియుసి నాయకులు సిహెచ్.గోవిందరావు, ఐఎఫ్‌టియు నాయకులు ఎం.క్రాంతి, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి టి.అరుణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ల ఆధ్వర్యాన డైమండ్ పార్కు నుంచి ఏడురోడ్ల కూడలి వరకు మహా ప్రదర్శన చేపట్టారు. కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీమ్‌వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, ప్రజాధనంతో నిర్మించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, రైల్వేలు, బ్యాంకులు, ఎల్ఐసి, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు అప్పనంగా అప్పగిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, ఎఐటియుసి నాయకులు టి.తిరుపతిరావు, మున్సిపల్, ఎ.పి.ఎం.ఎస్.ఆర్.యు, భవనం, హమాలీ, రిమ్స్, ఎ.ఆర్.ఎస్, నీలం జ్యూట్, స్మార్ట్‌కెమ్, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, బిఎస్ఎన్ఎల్, పెన్షనర్స్, ఎఐటియుసి తదితర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరులో మానవహారం నిర్వహిస్తున్న కార్మికులు

బ్యాంకు ఉద్యోగుల ఆధ్వర్యంలో...

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు, గ్రామీణ బ్యాంకులను ఐపిఒ పేరుతో ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బిఇఎఫ్ఐ) ఆధ్వర్యాన శ్రీకాకుళం నగరంలోని రామలక్ష్మణ కూడలి సమీపంలోని స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం ఆవరణలో బ్యాంకు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఎపిజిబిబిఇయు డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.వి.ఎస్ రావు, రీజనల్ సెక్రటరీ ఈశ్వరరావు, ఎపిజిబిఒఎ నాయకులు ప్రణమ్, నాగరాజు, బిఇఎఫ్ఐ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు మండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐపిఒ పేరుతో గ్రామీణ బ్యాంకులను ప్రయివేటీకరించే విధానానికి స్వస్తి పలకాలని, కమర్షియల్ బ్యాంకులతో సమానంగా ఉద్యోగోన్నతి కల్పించాలని, ఒపిఎస్‌ను అమలు పరచాలని డిమాండ్ చేశారు. సమ్మెకు ఎన్‌సిబిఇ నాయకులు వెంకటరమణ, ఎస్‌బిఐ ఎఐబిఒసి నాయకులు సంఘీభావం తెలిపారు.

పెన్షనర్ల ఐక్యవేదిక ఆధ్వర్యాన...

కార్మికులు, ఉద్యోగులపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలు విడనాడాలని, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్ల ఐక్యవేదిక ఆధ్వర్యాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన పెన్షనర్లు శ్రీకాకుళం నగరంలోని హెడ్ పోస్టాఫీసు వద్ద నిర్వహించారు. పెన్షనర్ల ఐక్య వేదిక కన్వీనర్ ఎం.ఆదినారాయణమూర్తి మాట్లాడుతూ వేతన సవరణ సమయంలో పెన్షనర్లకు కూడా పెరుగుదల (అప్డేషన్) చేసే నియమాన్ని ప్రశ్నార్థకం చేసే ఉత్తర్వును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. న్యూ పెన్షన్ స్కీం స్థానంలో తెచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ విధానం ఆమోదయోగ్యం కాదని, అందరికీ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలన్నారు. ధర్నాలో పలు సంస్థల పెన్షనర్ల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు సమ్మె చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి రమణ మాట్లాడుతూ జిల్లాలో పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులు హెచ్చరికని పంపారని తెలిపారు. కార్యక్రమంలో నాగార్జున అగ్రికెమ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, శ్యాంపిస్టన్స్ ప్లాంట్-3, బోటలింగ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలంలో రామతీర్థం జంక్షన్ నుంచి లావేరు జంక్షన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. పైడిభీమవరంలో శ్యామ్‌పిస్టన్స్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వద్ద ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, శ్యామ్‌పిస్టన్స్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, అంగన్వాడీ, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

లావేరులో లావేరు జంక్షన్ నుంచి హైస్కూల్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి రమణ, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం యునియన్ నాయకులు పాల్గొన్నారు.

గారలో మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో సిఐటియు నాయకులు ఎ.మహాలక్ష్మి, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేటలో ఎంపిడిఒ కార్యాలయం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు సిఐటియు ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎ.సత్యనారాయణ, ఆర్.సురేష్‌బాబు, మండల కన్వీనర్ వై.చలపతిరావు, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

టెక్కలిలో సిఐటియు కార్యాలయం నుంచి పాతబస్టాండ్ వరకు ర్యాలీ అనంతరం సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.షణ్ముఖరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొల్లి ఎల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, రైతుసంఘం, కెఎన్‌పిఎస్, గ్రానైట్, వాటర్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో పాతబస్టాండ్ నుంచి కొత్తపేట కూడలి వరకు సిఐటియు ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకుడు డి.సుధ తదితరులు పాల్గొన్నారు

నందిగాంలో మండల కాంప్లెక్స్ ఆవరణ నుంచి పాతబస్టాండ్, బిసి కాలనీ మీదుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.సాంబమూర్తి, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, విఆర్ఎల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో నౌపడ, బోరుభద్ర, దండుగోపాలపురం, సంతబొమ్మాళి పిహెచ్‌సిల వద్ద ఆశావర్కర్లు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఎంపిడిఒ జయంతి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.ధనలక్ష్మి, యూనియన్ నాయకులు అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొన్నారు.

పలాసలో ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, ఎఐకెఎంఎస్ నాయకులు వంకల మాధవరావు, ఎఐకెఎం నాయకులు టి.సన్యాసిరావు, ఎఐటియుసి నాయకులు జి.వాసు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, మున్సిపల్, హమాలీ, జీడి, మోటారు కార్మికులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మందసలో మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, సిఐటియు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో సిఐటియు ఆధ్వర్యాన పలురంగాల కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.మోహనరావు, ఆటోవర్కర్స్ యూనియన్, రైతుసంఘం, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, ప్రజానాట్య మండలి, ఐద్వా, భవన నిర్మాణ కార్మిక సంఘం, విఆర్ఎల సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో తహశీల్దార్ కార్యాలయం నుంచి దాసన్నపేట జంక్షన్ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ రమేష్ పట్నాయక్, కో కన్వీనర్ రంగాల శ్రీనివాసరెడ్డి, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సోంపేట, కంచిలిలో మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి నుంచి గాంధీ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జుత్తు సింహాచలం, తెప్పల పాపారావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్.బాబూరావు, అంగన్వాడీ, ఆశా, భవన నిర్మాణ కార్మిక సంఘం, రైతు సంఘం, విఆర్ఎ, హమాలీ, రైస్‌మిల్లు, పిఎసిఎస్ యూనియన్ల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కవిటిలో కవిటి బస్టాండ్ నుంచి ర్యాలీ అనంతరం సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో సిఐటియు ఆధ్వర్యాన మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భవిరి కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిర్ల ప్రసాదరావు, గంగరాపు సింహాచలం, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, భవన నిర్మాణ కార్మిక సంఘం, విఒఎ, విఆర్ఎ, రిక్షా, పంచాయతీ, రైస్‌మిల్లు కార్మిక సంఘ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.సూరయ్య, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం సంఘ నాయకులు తదదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం నాయకులు పోలాకి ప్రసాదరావు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం సంఘ నాయకులు తదదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో రైల్వేస్టేషన్ జంక్షన్ నుంచి వన్ వే జంక్షన్‌లోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.లతాదేవి, జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు బొడ్డేపల్లి జనార్థనరావు, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు, అంగన్వాడీ, మున్సిపల్, విఆర్ఎల సంఘ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పొందూరులో మండల కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ నుంచి కూరగాయలు మార్కెట్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, విఆర్ఎలు, ఇండేన్ గ్యాస్ డెలివరీ, రాజ్యలక్ష్మి పోల్స్ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

బూర్జలో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.అప్పలనాయుడు, పలు యూనియన్ల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



ఎచ్చెర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



సోంపేటలో...



లావేరులో...



పొందూరులో...



టెక్కలిలో...



పలాసలో...



రణస్థలంలో...



నరసన్నపేటలో...



శ్రీకాకుళం నగరంలో నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు



ఆమదాలవలసలో మానవహారం నిర్వహిస్తున్న కార్మికులు



గారలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



కోటబొమ్మాళిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

రాష్ట్రంలో అరాచక పాలన

వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి - పలాస, ఆమదాలవలస

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, వైసిపి జిల్లా పరిశీలకులు కుంభా రవిబాబు విమర్శించారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీపై కాశీబుగ్గ, ఆమదాలవలసలో ఆయా నియోజకవర్గాల వైసిపి విస్తృతస్థాయి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబు మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేశారని, మోసపోయామని ఇప్పుడు అంటున్నారని తెలిపారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏడాది పాలనలో ప్రభుత్వం జిల్లాకు చేసిన అభివృద్ధి పనులేమిటో చెప్పాలని ప్రశ్నించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ టిడిపి నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇసుక, మద్యంపై అడ్డగోలుగా దోచేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ ఏడాది పాలనలోనే ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ సమస్యలపై సమిష్టిగా పోరాటం చేసేందుకు సమన్వయంతో ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. అంతకుముందు ఇటీవల నియోజవర్గ స్థాయిలో ఎన్నుకోబడిన మండల స్థాయి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

తమ్మినేని తీరు మార్చుకోవాలి

ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి విస్తృతస్థాయి సమావేశానికి మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం గైర్హాజరు కావడంపై సరుబుజ్జిలి జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సమావేశానికి గైర్హాజరు కావడం సీనియర్ నాయకునిగా ఆయనకు తగదన్నారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా చింతాడ రవికుమార్‌ను నియమించారని, ఆయన నేతృత్వాన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించడం కార్యకర్తలను అయోమయానికి గురిచేయడమేనన్నారు. సమావేశంలో కార్యక్రమంలో వైసిపి ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్ జెడ్‌పిటిసిలు బెండి గోవిందరావు, లోలుగు కాంతారావు, ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్

అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - బూర్జ

శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మండలంలోని కొల్లివలసలో కెజిబివి పాఠశాలలో నిర్మించిన అదనపు భవనాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో బూర్జ మండలం వెనుకబడిందని, అందుకే నిధులు కేటాయించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. మండలానికి సిసి రోడ్ల ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉపాధి అవకాశాల్లేక జిల్లా నుంచి అనేకమంది వలస వెళ్లిపోయారని తెలిపారు. వలసల నివారణకు కంపెనీలను జిల్లాకు తెప్పిస్తామన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మధ్యవర్తిత్వంతో వివాదాల పరిష్కారం

ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్

న్యాయ వ్యవహారాల్లో మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. స్థానిక జిల్లా కోర్టు సమావేశ భవనంలో మధ్యవర్తిత్వ న్యాయవాదుల శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు మధ్యవర్తిత్వ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించేందుకు ఇది మేలైన మార్గమన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఇరు పక్షాలకు సమన్యాయం జరుగుతుందని చెప్పారు. సీనియర్ న్యాయవాది వి.పి తనకచన్, న్యాయవాది పి.జి సురేష్ మధ్యవర్తిత్వ విధానం, దాని ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు, మధ్యవర్తిత్వ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

రెడ్‌క్రాస్‌కు ఉత్తమ సేవా పతకం

గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న కలెక్టర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీకి ఉత్తమ సేవా పతాకాన్ని గవర్నర్ అబ్దుల్ నజీర్ అందజేశారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర రెడ్‌క్రాస్ వార్షిక సర్వసభ్య సమావేశంలో గవర్నర్ చేతుల మీదుగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బంగారు పతకాన్ని అందుకున్నారు. జిల్లా రెడ్‌క్రాస్ ద్వారా చేపడుతున్న విస్తృత సేవలకు గానూ ఈ పతకం లభించింది. 2022-23 సంవత్సరంలో ఉత్తమ జిల్లా పురస్కారాన్ని రెడ్‌క్రాస్ జిల్లా కోశాధికారి కె.దుర్గాశ్రీనివాస్ అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్‌క్రాస్ చైర్మన్ వై.డి రామారావు, వైస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, కార్యదర్శి ఎ.కె.పరీడా, కోశాధికారి రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఆర్‌డిఒ కృష్ణమూర్తి

పాఠశాలను పరిశీలించిన ఆర్‌డిఒ

కోటబొమ్మాళి: మండలం యలమంచిలి ప్రభుత్వ పాఠశాలను టెక్కలి ఆర్‌డిఒ ఎన్. కృష్ణమూర్తి బుధవారం పరిశీలించారు. నేడు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో జరగనున్న సమావేశం దృష్ట్యా ఈ పరిశీలన చేశారు. ముందుగా పాఠశాల అవరణం, విద్యార్థుల, ఉపాధ్యాయుల సంఖ్యలతో పాటు తదితర విషయాలను పరిశీలించారు. అక్కడ ప్రధానోపాధ్యాయుడు, ఎంఇఒ ఎల్.వి.ప్రతాప్‌లను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఆయనతో పాటు తహశీల్దార్ ఆర్. అప్పలరాజు, ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, ఎపిఒ జి. హరిప్రసాద్ తదితరులున్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న ఎన్నికల డిటి శ్రీనివాసరావు

పారదర్శక ఓటరు జాబితా లక్ష్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

పారదర్శక ఓటరు జాబితా లక్ష్యంగా బిఎల్ఒలు ఎన్నికలు సంఘం ఆదేశాలు మేరకు పనిచేయాలని ఎన్నికల డిటి జి.కె.శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల సంఘం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు బుధవారం నియోజకవర్గంలో 51 నుంచి 100 వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్‌మెంట్) శిక్షణ కార్యక్రమం రెవెన్యూ గెస్ట్‌హౌస్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు లక్ష్యంగా చెప్పారు. అన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లో దరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఓటర్లు జాబితాపై, క్లెయిమ్స్‌పై, బిఎల్ఒ అప్లికేషన్, ఇసిఐ వెబ్‌సైట్‌పై అవగాహన కల్పించారు. బిఎల్‌ఒలకు అన్‌లైన్‌లో ఎన్నికల విధులు, ఓటరు జాబితా నిర్వహణపై పరీక్ష నిర్వహించారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌పిఒ రమణ

పారిశుధ్యం మెరుగుపడాలి

కోటబొమ్మాళి: ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో అన్ని గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడాలని టెక్కలి డిఎల్‌పిఒ ఐ.వి. రమణ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎఎన్‌ఎంలు, ఇంజినీరింగ్ సహాయకులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది క్లోరినేషన్ ఎప్పటికప్పుడు చేయాలని, ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య పరిస్థితులపై సూచనలు, సలహాలు, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యదర్శులు తాగునీటి సమస్య, పారిశుధ్యం, మురికి కాలువల్లోని చెత్తను తొలగించటం వంటి కార్యక్రమాలు చేయించాలన్నారు. ముఖ్యంగా తాగునీటి విషయంపై ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాటర్ ట్యాంకులను శుభ్రపరిచే బాధ్యతలను తీసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఒ జె.ఆనందరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పరిశ్రమ ప్రతినిధి

క్యాంపస్ ఇంటర్వ్యూలో 51మంది ఎంపిక

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

శ్రీ షిరిడి సాయి ప్రైవేటు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఐటిఐలో స్కిల్ హైర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో గ్లోబల్ అల్యూమినియం ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ కొరకు క్యాంపస్ డ్రైవ్‌లో శిర్డీసాయి ఐటిఐ విద్యార్థులు 51 మంది ఎంపికైనట్టు సంస్థ అధినేత మన్నది రావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధంగా నేరుగా విద్యాసంస్థల నుంచి పరిశ్రమలకు మధ్య ఏర్పాటు చేస్తున్నటువంటి క్యాంపస్ డ్రైవ్లు మరెన్నో ముందుకు రావాలని, నేరుగా విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఇటువంటి పారిశ్రామిక శిక్షణ సంస్థల నందు పదో తరగతి, ఇంటర్మీడియట్ తదుపరి శిక్షణ పొందడం ద్వారా విద్యార్థి వేగంగా తన భవిష్యత్‌ను సక్రమమైన బాటలో పెట్టుకునేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో స్కిల్ హైర్ సొల్యూషన్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి.ధరణి కృష్ణ, హెచ్‌ఐర్ సిహెచ్ ఉమేష్ చంద్, ప్రిన్సిపాల్ ఈశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ప్రజాశక్తి- పర్లాకిమిడి

గజపతి జిల్లా పర్లాకిమిడిలో వివిధ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, కర్షక సంఘాల, స్వాతంత్ర సంఘాలు బుధవారం ర్యాలీ, బంద్ నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికుల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. సోమనాథన్ కమిషన్ ప్రకారం రైతుల పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని వారు కోరారు. వ్యవసాయ పంటలన్నింటికి మద్దతు ప్రకటించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి కేదార్ సబర్, సభ్యులు సుంబ్రు సబర్, కరుక సబర్, కడుక సబర్, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి ముచ్చి బంగారు, సభ్యులు దొండపాణి రైతో, మొహితో మిషాల్, జిజెడ్‌ఆర్‌సిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి రొక్కం లోకనాథం, శ్రీనుబెహరా, పైల మురళి తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ చేస్తున్న సంఘాల నాయకులు

టిడిపితో అభివృద్ధి, సంక్షేమం


నరసన్నపేట : పోస్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని బి.గొనపపుట్టుగ పంచాయతీ పరిధిలోని పద్రిపుట్టుగలో మంగళవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి సుపరిపాలనలో తొలి అడుగు పోస్టర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో పునర్నిర్మాణ యుగానికి శ్రీకారం చుట్టామని, గతేడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, నాయకులు మణిచంద్ర ప్రకాష్, సీపాన వెంకట రమణ, బార్ల చినబాబు, శ్రీనివాస రౌళో, బాసుదేవ్ రౌళో, బాసుదేవ్ ప్రధాన్, బెందాళం విజయ్ కృష్ణ, గొనప సంతోష్, శమల్ల సర్వేశ్వరరావు, పండి దేవేంద్రమూర్తి, పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

నరసన్నపేట: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 9వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కోయిలడ వెంకటేశ్వరరావు, ఎపి కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొణంకి కృష్ణం నాయుడు, నాయకులు, కర్యాకర్తలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: పట్టణంలో 7, 8 వార్డుల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ప్రభుత్వ విప్ అశోక్ పోస్టర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పత్రి తవిటయ్య, నందిగా కోటి, కృష్ణయ్య, లీలా రాణి, దట్టి శ్రీను, వెంకట్ రెడ్డి, కాళ్ల దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం : పోస్టర్‌ను అందిస్తున్న విప్ అశోక్

పలాస: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని టిడిపి జిల్లా అధ్యక్షుడు కలమట వెంకట రమణ అన్నారు. మండలం లొత్తూరులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, కుత్తుం లక్ష్మణ్ కుమార్, దువ్వాడ సంతోష్ కుమార్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణదాస్, రవిబాబుకు ఘన స్వాగతం

పలాస: మండలం లక్ష్మీపురం టోల్ గేట్ వద్ద మాజీమంత్రి ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ, జిల్లా పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు కంబాన రవిబాబు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు వైసిపి రెబల్ నాయకులు పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్ (బాబా) ఘనంగా స్వాగతం పలికారు. మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. పలాసలో వైసిపి పరిస్థితి, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరాచకాలను వైసిపి నాయకుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని చెప్పారు. వారితో పాటు వైసిపి నాయకులు మరడ భాస్కరరావు, గొర్లెల వేణుగోపాల్, డబ్బీరు నాగు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సర్పంచ్‌ల శిక్షణ

పలాస: మండల పరిషత్ కార్యాలయంలో పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాల సర్పంచ్‌లకు బుధవారంతో మూడో విడత శిక్షణ కార్యక్రమం ముగిసింది. అనంతరం సర్పంచ్‌లకు ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిడిఒ వసంత కుమార్ మాట్లాడుతూ శిక్షణలో చెప్పిన ప్రతి విషయాన్ని అవగాహన చేసుకొని పాలన చేయాలని సూచించారు. ముందుగా డిఆర్‌పిలు జ్యోతి శ్రీనివాస్, కామరాజు, ఎన్. మన్మథరావులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, ఎఒ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ మన్మథరావు, డిపిఆర్‌సి కో-ఆర్డినేటర్ పేరాడ ఆనందరావు, వినయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాలపై అధికారుల పరిశీలన

ఎచ్చెర్ల: మండల పరిధిలో ఫరీదుపేటలో విష జ్వరాలు, డెంగీ జ్వరాల ప్రభావంతో గ్రామస్తులు బాధపడుతున్నారు. జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య బుధవారం గ్రామాన్ని పరిశీలించారు. గ్రామంలో మురికినీరు ప్రకటించడంతో పాటు పారిశుధ్యం విపరీతంగా ఉండడంతో డిపిఒ అసంతృప్తి చెందారు. పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఇందుకు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల సహాయం తీసుకోవాలని సూచించారు. గడిచిన కొన్నాళ్లుగా గ్రామంలో పారిశుధ్యం కాలువల్లో చెత్త తీయకపోవడంతో గ్రామంలో వందలాది మంది ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. మాజీ ఎంపిటిసి కొత్తకోట అమ్మినాయుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై అధికారులు స్పందించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సేపాన హరిహరరావు, ఎచ్చెర్ల పిహెచ్‌సి వైద్యులు ఉషశ్రీ, కార్యదర్శి కేశవరావు, ఎఎన్‌ఎం రజియా, వైద్య సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

టెక్కలి రూరల్: మండలంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ వినియోగదారుల అవగాహన కార్యక్రమం ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఫోరం చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సత్యనారాయణతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండలంలోని తొలిసూరుపల్లి పంచాయతీలో సైనిక్ నగర్‌లో 200 కుటుంబాలు నివసిస్తున్నాయని, ఈ మధ్యకాలంలో లోవోల్టేజీ సమస్యలతో ఇంటిలో ఉన్న ఫ్యాన్లు, టీవీలు, ఎసిలు, మోటర్లు పాడవుతున్నాయని వివరించారు. దీనిని పరిష్కరించి సైనిక్ నగర్ కాలనీకి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

ప్రభుత్వ వాటాలు విక్రయించవద్దు

పలాస: ఎల్‌ఐసిలో ప్రభుత్వ వాటాలను అమ్మరాదని పలాస ఎల్‌ఐసి యూనియన్ కార్యదర్శి ఎన్.సుబ్బారావు, అధ్యక్షుడు మధన్ డిమాండ్ చేశారు. ఎల్‌ఐసి కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్‌ఐసి సంస్థను రక్షించాలని డిమాండ్ చేశారు. బీమారంగంలో శతశాతం ఎఫ్‌డిఐను వ్యతిరేకించాలన్నారు. ఎన్‌పిఎస్ రద్దు చేయాలని, ఒపిఎస్ అమలు చేయాలని కోరారు. బీమా ప్రీమియంలపై జిఎస్‌టి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిబ్బంది సమస్యల పరిష్కారం తక్షణమే చేయాలని కోరారు. కార్యక్రమంలో మోహన్, వై.కృష్ణారావు, చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నీలమ్మ అమ్మవారి పండగ

కొత్తూరు: స్థానిక దేవరవీధిలో బుధవారం ఘనంగా నీలమ్మ వారి పండగలు నిర్వహించారు. మహిళలు అమ్మవారి ఘటాలు, ముగ్రాటలతో నూకాలమ్మకు, పాతపట్నం అమ్మవార్లకు చిన్నారుల కోలాటం, డప్పు వాయిద్యాల మధ్య భారీఎత్తున ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. కమిటీ సభ్యులు పోగిరి రవి, గోవింద, ఆశపు గోవింద, ఆనందరావు, గణేష్, దినేష్, పుచ్చల త్రినాధ్ పలువురు పాల్గొన్నారు.

వినియోగదారులకు అవగాహన అవసరం

ప్రజాశక్తి- టెక్కలి

సమాజంలో వస్తువు వినియోగం చేసే వినియోగదారులకు తాము కొనుగోలు చేసే వస్తువుపై అవగాహన అవసరమని మాజీ జడ్జి డాక్టర్ బి.సత్య నారాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ వినియోగం, ఉత్పత్తి వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవిందమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలో అనేక సామాజిక అంశాలపై దృష్టి సాధించాలన్నారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ లుక్ పాల్, మెంబర్లు ఎస్ రాంబాబు, సుబ్బారావు, మురళీకృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ మీటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి- పలాస

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి పోతనపల్లి చంద్రశేఖర్ అన్నారు. మండలం రంగోయి, బొడ్డుపాడు తదితర పాఠశాలలను ఎంపిడిఒ వసంత కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, మండల విద్యాశాఖాధికారి సిహెచ్ శ్రీనివాసరావుతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహణలో ఉపాధ్యాయులు నిమగ్నమయ్యారని చెప్పారు. పాఠశాలలకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టెంట్లు, కుర్చీలతో పాటు ప్రతి పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు ఒక్కొక్క పాఠశాలకు ప్రత్యేక అధికారిని నియమించడం జరుగుతుందని చెప్పారు. జరిగే కార్యక్రమం అంతా వీడియోలు, ఫోటోలు తీయడం జరుగుతుందన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మెళియాపుట్టి: ప్రభుత్వం ఆదేశాల మేరకు 10న నిర్వహించనున్న మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని ఎంఇఒలు సవర దేవేందర్‌రావు, మల్లారెడ్డి పద్మనాభరావు బుధవారం పిలుపునిచ్చారు.


పలాస: రంగోయి పాఠశాలను పరిశీలిస్తున్న చంద్రశేఖర్, వసంత కుమార్

మండలంలో 112 పాఠశాలల్లో, ప్రైవేట్ స్కూళ్లలో, కళాశాలలు కలుపుకొని అన్ని పాఠశాలల్లోనూ మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఒక ప్రణాళిక ప్రకారం విజయవంతం చేయాలన్నారు.

కవిటి: మెగా పేరెంట్స్ సమావేశానికి మండలంలోని అన్ని పాఠశాలలు సిద్ధంగా ఉన్నట్టు తహశీల్దార్ మురళీ మోహన్ తెలిపారు. బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన సమావేశానికి జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం పలికి కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న భోజన సదుపాయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ త్రినాథ్, విఆర్ఒ గుర్రాల దివాకర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సుమన్ బిసాయి

వాబ యోగి వ్యాఖ్యలు అవాస్తవం

ప్రజాశక్తి- కవిటి

బెంతు ఒరియా సామాజిక వర్గంపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, అవి పూర్తిగా ఖండనీయమని శ్రీకాకుళం జిల్లా బెంతు ఒరియా సంఘం అధ్యక్షుడు సుమన్ బిసాయి స్పష్టం చేశారు. ఈ మేరకు కవిటి బస్టాండ్‌లో బెంతు ఒరియాలు చేస్తున్న దీక్షల వద్ద సుమన్ విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో బెంతు ఒరియాలకు 1973 నుంచి 2003 వరకు గిరిజన సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు ఎస్‌టి కుల ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వ నిబంధనల మేరకు జారీ చేసినట్టు తెలిపారు. 1999 మే 3న సోషియల్ వెల్ఫేర్ శాఖ విడుదల చేసిన మెమో నెం.22427/సీవీ.2/93 ఆధారంగా బెంతు ఒరియాలకు కుల ధ్రువీకరణ పత్రాల జారీకి అనుమతి ఇచ్చారని సుమన్ తెలిపారు. అయితే ఆ మెమో రద్దు చేయాలంటూ అఖిల భారతీయ ఆదివాసీ వికాస్ పరిషత్ - ఆంధ్రప్రదేశ్ శాఖ తరపున హైకోర్టులో వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసిందని, వారు చేసిన ఆక్షేపణాలు న్యాయపరంగా నిలవలేక పోయిన విషయాన్ని ఈ సందర్భంగా సుమన్ గుర్తు చేశారు. ఇవన్నీ పక్కనపెట్టి బెంతు ఒరియాలను తక్కువచేసేలా అసత్య ఆరోపణలు చేయడంపై సుమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు, అధికార నివేదికల ఆధారంగా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, అసత్య ప్రచారాలను కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సుమన్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి దుదిష్టి మజ్జి, రమేష్ బిసాయి, ప్రభ బిసాయి పాల్గొన్నారు.

షాపుల్లో పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని బారువ మేజర్ పంచాయతీ పరిధిలోని పాఠశాలల సమీపంలో ఉన్న పలు కిరాణా, పాన్ షాపులను స్థానిక ఎస్ఐ హరిబాబు నాయుడు ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలకు వంద కిలోమీటర్ల లోపల ఎటువంటి మత్తు పదార్థాలు విక్రయించ కూడదని, అలా విక్రయిస్తున్న పలు దుకాణాల యజమానులకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈగల్ టీం సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పలాస: పలాస, కాశీబుగ్గ జంట పట్టణాల్లో మత్తు పదార్థాల విక్రయాలపై కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ తన బృందంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత


సోంపేట : పాన్ షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ హరిబాబు

దూరంగా ఉండాలని, మారక ద్రవ్యాలు వాడడం ద్వారా ఆరోగ్యం పాడవుతుందన్నారు. కళాశాలల్లో ఎవరైనా మత్తు పదార్థాలు, గంజాయి సేవిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. దుకాణాల్లో మత్తు పదార్థాలు, గంజాయి వంటివి నిల్వలు ఉన్నా, విక్రయాలు చేపట్టినా కేసులు నమోదు చేయడంతో పాటు కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలి


రణస్థలం : మాట్లాడుతున్న సిఐ అవతారం

ప్రజాశక్తి- పొందూరు

సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వి.సత్యనారాయణ అన్నారు. మండలంలోని లోలుగు కెజిబివి పాఠశాలలో బుధవారం మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు పాఠశాల స్థాయిలోనే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేజేటి సౌమ్య, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జె.ఆర్.పురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.అవతారం అన్నారు. మండలంలోని వేల్పురాయిలో 'నారీశక్తి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులను నియంత్రించాలంటే రక్షణ చట్టాలపై అవగాహన అవసరమని, ఆపద ఎదురైతే పోలీసుల నుంచి రక్షణ ఏ విధంగా పొందవచ్చు అనేది అవగాహన కల్పించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిన్నారులు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫోక్సో, సైబర్ క్రైం బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎస్.చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

బాలరాజు పీడిత ప్రజల పక్షపాతి

ప్రజాశక్తి- నందిగాం

బాలరాజు పీడిత ప్రజల పక్షాన పోరాటాలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిన నాయకుడని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోనారి మోహనరావు అన్నారు. బుధవారం ప్రతాప విశ్వనాథపురంలో సిపిఎం నందిగాం మండల కార్యదర్శి పాలిన సాంబమూర్తి అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. బాలరాజు గడిచిన నలభై ఏళ్లగా అభ్యుదయ భావాలతో పీడిత ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. రైతు సంఘం నాయకుడిగా వరి మద్దతు ధర, సాగునీరు, వంశధార శివారు ప్రాంతాలకు సాగునీరు అందించాలని చేసిన పోరాటాలు ఫలితాన్ని ఇచ్చాయన్నారు. చదువుకున్న రోజుల నుంచి సిపిఎం నాయకుల ప్రసంగాలు, మార్క్సిస్ట్ పత్రికలు చదివి తద్వారా ప్రభావితుడై ఆఖరి శ్వాస వరకు సిపిఎం తరుపున రైతులు, కార్మికులు, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. బాలరాజు సేవలు పార్టీ


చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తుందన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు, ప్రజలు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.షణ్ముఖరావు, గ్రామస్తులు ఎరుమాకుల సోమేశ్వర రావు, బడే తిరుపతిరావు, జానీ, కుటుంబ సభ్యులు శివశంకర్, రామరాజు, ధనరాజ్ ప్రజలు పాల్గొన్నారు.

పాముకాటుకు చిన్నారి మృతి


సన్విత (ఫైల్)

కవిటి: మండలం శిలగాంలో విషాద సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గొనప వామన, సునీత దంపతుల కుమార్తె గొనప సన్విత (10) పాము కాటుకు గురై మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే... మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో సన్విత పాముకాటుకు గురైంది. దీంతో తీవ్ర నొప్పితో ఏడుస్తూ తల్లిదండ్రులకు విషయం చెప్పింది. తల్లిదండ్రులు వెంటనే స్పందించి పాపను సోంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినా, అప్పటికే చిన్నారి మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ విషాదకర ఘటనతో శిలగాం గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. చిన్నారి మరణం గ్రామస్తులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది.

మహిళకు జైలు శిక్ష

పలాస: మండలం రెంటికోటకు చెందిన కబోది తులసికి నాటు సారా కేసులో జైలుశిక్షతో పాటు రూ.2 లక్షల జరిమానా విధిస్తూ పలాస సివిల్ కోర్టు జడ్జి మాధురి బుధవారం తీర్పు ఇచ్చినట్లు పలాస ఎక్సైజ్ సిఐ మల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 16న అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేయడం జరిగిందని, ఆ ఘటనపై కోర్టు తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.


నిందితులను ప్రవేశపెట్టిన సిఐ సూర్యనారాయణ, సిబ్బంది

ఆరు కేజీల గంజాయి స్వాధీనం

కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ

పలాస: రెండు వేరువేరు కేసులకు సంబంధించి ఆరు కేజీల గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఒడిశా వాసులు ముగ్గురిని అరెస్టు చేసి పలాస కోర్టులో హాజరుపరిచినట్లు కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ తెలిపారు. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డబ్బులు సంపాధించడానికి గంజాయి రవాణా చేస్తున్నారని, పలాస రైల్వేస్టేషన్ వద్ద తమ సిబ్బంది మాటువేసి పట్టుకున్నట్లు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తిరవల్లూరుకు చెందిన రామమూర్తి, దినేష్‌కార్తీక్ ఒడిశా రాష్ట్రానికి చెందిన రింకూ వద్ద నాలుగు కిలోల గంజాయిని రూ.12వేలుకు కొనుగోలు చేసి చెన్నై తరలిస్తుండగా రైల్వేస్టేషన్ వద్ద పట్టుబడడంతో ఇద్దరిని అరెస్టు చేశామన్నారు. మరో కేసుకు సంబంధించి కటక్ (ఒడిసా)కు చెందిన చిత్తరంజన్దాస్ పర్లాకిమిడి వద్ద కిలో గంజాయి కొనుగోలు చేసుకొని అమ్మకానికి తీసుకువెళ్తుండగా రైల్వేస్టేషన్ వద్ద తమ సిబ్బందికి పట్టుబడ్డారన్నారు. రెండుకేసులకు సంబంధించి మొత్తం ముగ్గురిని అరెస్టు చేశామన్నారు.

పంచాయతీ కార్యదర్శికి గాయాలు


గాయపడ్డ అప్పారావు

మెళియాపుట్టి: మండలంలోని చాపర కార్యదర్శిగా పనిచేస్తున్న చింతల అప్పారావు బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యారు. తన విధులు నిర్వహించి చాపర నుంచి తన సొంత ఊరు కొరసవాడ వెళ్తుండగా ఒడిశా రాష్ట్రం రామసాగర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కుక్క అడ్డంగా రావడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలకు గురికావడంతో శ్రీకాకుళం ఆస్పత్రికి తరలించారు.


తరగతి గదిలోకి ప్రవేశించిన నాగుపాము

తరగతి గదిలోకి నాగుపాములు

పరుగులు తీసిన విద్యార్థులు

లావేరు: మండల కేంద్రం లావేరు జెడ్‌పి పాఠశాలలో బుధవారం ఉదయం 10 గంటల సమయంలో రెండు నాగుపాములు ఒక్కసారిగా తరగతి గదుల వైపు దూసుకురావడంతో విద్యార్థులు ప్రాణభయంతో పరుగులు తీసిన ఘటన చోటుచేసుకుంది. ఎప్పటివలే విద్యార్థులు 6వ తరగతి గదిలో పాఠాలు చదువుకొంటుండగా ఒక్కసారిగా రెండు పెద్ద నాగుపాములు సయ్యాటలాడుకుంటూ తరగతి గదిలోకి రావడంతో గమనించిన విద్యార్థులు ప్రాణభయంతో ఉరుకులు, పరుగులు తీశారు. దీనిని గమనించిన పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ లంకలపల్లి రాంబాబు, డ్రిల్ మాస్టర్ సుదర్శనరావు వచ్చి విద్యార్థులను ఇంకోవైపు నుంచి క్లాస్ రూమ్ నుంచి బయటకు పంపించి ఒక నాగుపామును డ్రిల్ టీచర్ కర్రతో కొట్టి చంపేశారు. ఇంకోటి సమీపంలోని ఓ పుట్ట కన్నంలో దూరి పోవడంతో కనిపించలేదు. అనంతరం విద్యార్థులను క్లాస్‌రూంలోకి పంపించారు.

పుస్తకావిష్కరణ

ఎచ్చెర్ల: డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్. రాజశేఖరరావు రాసిన పాఠ్యాంశ సంబంధిత పుస్తకాన్ని బుధవారం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని ఆవిష్కరించారు. ఇసిఇ, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఉపయోగపడే ఈ పుస్తక రచనలో లాజిక్ డిజైన్‌పై విపులంగా వివరించారు. వెల్‌టెక్ ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ హౌస్ ఈ పుస్తక రచనను ప్రచురించింది. సమర్థవంతమైన ఎలక్ట్రానిక్ వ్యవస్థల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో స్విచ్చింగ్ థియరీ అండ్ లాజిక్ డిజైన్లపై నమగ్రమైన అవగాహన, సమాచారం పొందేందుకు ఈ పుస్తకం దోహదపడుతుందన్నారు. అధ్యాపకులు పరిశోధ నాత్మకమైన, విద్యార్థులకు ఉపయోగపడే రచనలపై దృష్టి సారించాలని సూచించారు.

పిఎసిఎస్ అధ్యక్షునికి విప్ అభినందన

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పిఎసిఎస్ అధ్యక్షునిగా నియమితులైన పెద్దిన బాబ్జీని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాలం అశోక్ అభినందించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాబ్జీని అభినందించారు. టిడిపి నాయకులు పద్మనాభం, కామేశ్వరరావు, మెరుగు సూర్యనారాయణ రెడ్డి, దక్కత శ్రీను, గిన్ని బాలరాజు, లోహిదాస్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

చెత్త సంపద యూనిట్‌కు స్థల పరిశీలన

పలాస: మండలం నీలిభద్ర కొండ ప్రాంతంలో చెత్త సంపద కేంద్రాల ద్వారా సేకరించిన చెత్తను రీసైక్లింగ్ చేసేందుకు చెత్త సంపద యూనిట్ ఏర్పాటుకు కోసం బుధవారం తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి, ఎంపిడిఒ వసంత కుమార్ స్థల పరిశీలన చేశారు. మండలంలోని పంచాయతీల్లో సేకరించిన తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న చెత్త సంపద యూనిట్‌కు తరలించడం జరుగు తుందన్నారు. అయితే ఈ ప్రాంతంలో యూనిట్ ఏర్పాటు కోసం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని, పరిశీలించిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందన్నారు. వారితో పాటు డిప్యూటీ ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, సర్వేయర్ గిరి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలో జగన్నాథపురం గ్రామంలో జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. జెమ్స్ వైద్య బృందం గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి మందులు అందించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ దేవి, టెక్నీషియన్ హిమబిందు, మహేష్, తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి ఆసి పురుషోత్తం రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రత్నాల పీతాంబర సాహు, పెద్దారెడ్డి, బోర గురుమూర్తి, రత్నాల రామారావు, గంగయ్య, మేనేజర్ బి.లోకేష్, ఎన్.సంతోష కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

మండలం లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం శక్తి యాప్‌పై పోలీసులు అవగాహన కల్పించారు. శక్తి యాప్ వినియోగం, ఉపయోగాలు తదితర అంశాలపై శక్తి టీమ్ హెడ్ కానిస్టేబుల్ గిరిధర్, సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ మహిళల రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి- పలాస

విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్న రూ.4200 కోట్లు తక్షణమే చెల్లించాలని, ఉన్నత చదువులు చదువుకోవడానికి అడ్డుగా ఉన్న జిఒ నెంబర్ 77 రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఎఐఎస్ఎఫ్), పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.వినోద్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రవి డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తికి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండడం వల్ల బిటెక్ కళాశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం నుంచి రానందున ఆ ఫీజు మీరు చెల్లించాలని విద్యార్థులను కాలేజీ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రూ.2400 కోట్ల మేర ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ప్రవేశపెట్టినా ఇంతవరకు



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

కళాశాల ఖాతాలో పడకపోవడంతో రాబోయే రోజుల్లో ఎంసెట్, డిగ్రీ, పీజీ కౌన్సిలింగ్‌లు ఉన్న నేపథ్యంలో విద్యార్థులపై ఆ ప్రభావం పడుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని బకాయిలపై స్పష్టతనివ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి, జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ, సమితిసభ్యులు సోమేష్, రాహుల్ పాల్గొన్నారు.



మోహనరావు



బాబ్జీ

పిఎసిఎస్ ఛైర్మన్ల నియామకం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

కొసమాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మన్‌గా మండలంలోని వసుంధరకు చెందిన సలాన మోహనరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పిఎసిఎస్ సిఇఒ కలమట వాసుదేవ నాయుడు తెలిపారు. పిఎసిఎస్ పర్సన్లుగా పట్టుపురం గ్రామానికి చెందిన కవిటి రామస్వామి, ముక్తాపురం గ్రామానికి చెందిన ధర్మాన బారికిని నియమించినట్లు చెప్పారు. ఛైర్మన్‌గా ఎన్నికైన సలాన మోహనరావు గతంలో సుదీర్ఘకాలం వసుంధర సర్పంచ్‌గా, మెళియాపుట్టి ఎంపిపిగా పనిచేశారు. ఈయన భార్య ఒక పర్యాయం ఎంపిపిగా పని చేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్ప గించిన ఎమ్మెల్యే గోవిందరావుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పిఎసిఎస్ అధ్యక్షుడుగా పెద్దిన బాబ్జీ నియమితులయ్యారు. మండలం టి.బరంపురం పంచాయతీ శాసనం గ్రామానికి చెందిన బాబ్జీని నియమించడంపై మండల టిడిపి అధ్యక్షులు పద్మనాభం, ప్రధాన కార్యదర్శి దక్కత కామేశ్వరరావు, ఇతర కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాలం అశోక్‌కి, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

కొత్తూరు: కొత్తూరు సబ్‌స్టేషన్ పరిధిలో 33/11 కెవి ఎంహెచ్‌క్యూ ఫీడర్ పరిధిలో చెట్టు కొమ్మలు తొలగింపు, మరమ్మతుల పనుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఫీడర్ పరిధిలో గల కొత్తూరు, కర్లెమ్మ, మహసింగి, పారాపురంలో రైస్‌మిల్స్, పాలకేంద్రాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని, ప్రజలు సహకరించాలని టెక్కలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకరరావు ప్రకటనలో తెలిపారు.

ఆమదాలవలస : మండలంలోని కణుగులవలసలో విద్యుత్ లైన్ల మార్పుట, లైన్లు నిర్వహణ వలన శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయాన్ని గ్రామస్తులు, విద్యుత్ వినియోగదారులు గ్రహించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

పొందూరు: పొందూరు, తాడివలస విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోగల గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఇఇ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించడంతో పాటు ఇతర మరమతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పొందూరు సబ్ స్టేషన్ పరిధిలో టౌన్ ఫీడర్ సంబంధించి పొందూరు, జోగన్నపేట తదితర గ్రామాలకు, తాడివలస సబ్‌స్టేషన్ పరిధిలో తాడివలస, లచ్చయ్యపేట, లోద్దలపేట, గంగ్రేడు, గోరింట, గోకర్ణపల్లి, తుంగపేట, లైదాం, యాగాటి పేట గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న దాసునాయుడు తదితరులు

నీట్ ర్యాంకర్లకు అభినందన

కొత్తూరు: నీట్ పరీక్షలో ఆలిండియా ర్యాంక్ 13,780 సాధించిన లోతుగెడ్డ తన్మయి, 18,635 సాధించిన శివాల తనుషాకు రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వెంకట సాయి జూనియర్ కళాశాల ఎల్. రామచంద్ర నాయుడు అధ్యక్షతన, రామరాజు అభినందన పురస్కారం ప్రధానం చేశారు. ఎద్దు సుందర నారాయణ నాయుడు, వరహాలమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎద్దు గోపాల దాసునాయుడు జ్ఞాపికలు బహుకరించారు. ర్యాంకర్ల తల్లిదండ్రులు లోతుగెడ్డ కృష్ణారావు, ఇందిరాబాల దంపతులకు, శివ్వాల కవితలకు సన్మానించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ గ్రేడ్‌వన్ హెచ్ఎం గోపాల దాసునాయుడు, స్థానిక సిహెచ్‌సి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ధర్మాన కిషోర్ హాజరై మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి, సేవాభావంతో, పేద ప్రజలకు సేవ చేయాలన్నారు. కె. నారాయణరావు, ఎ.శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ వసంతకుమార్

బోరుకు జియోట్యాగింగ్ చేయాలి

పలాస: గ్రామాల్లో ఎన్నిబోర్లు ఉన్నాయి, ఎన్ని వినియోగంలో ఉన్నాయి, పనిచేయని బోర్లు ఎన్ని ఉన్నాయో ముందుగా గుర్తించి బోర్లుకు జియోట్యాగింగ్ చేయాలని ఎంపిడిఒ వసంత కుమార్ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లుకు ఆదేశించారు. ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రామాల్లో వినియోగంలో ఉన్న బోర్లును గుర్తించి తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతీరోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి చెత్త సంపద కేంద్రానికి తరలించాలని సూచించారు. మండలంలో 17 చెత్త సంపద కేంద్రాలుంటే అందులో పది మాత్రమే పని చేస్తున్నాయని చెప్పారు. కొంతమంది కార్యదర్శులు మాత్రమే చెత్త సేకరణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, మిగిలిన వారు ఎందుకు పాల్గొనడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనులు సక్రమంగా నిర్వహించకపోతే బాధ్యులవుతారని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, పేరాడ ఆనందరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ

ఇచ్ఛాపురం: మొక్కలతోనే మానవ మనుగడ ఉంటుందని హెచ్ఎం హేమకుమారి అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జి.హేమకుమారి, బూర్జపాడు సెక్రటరీ ఎస్.కృష్ణ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఉపాధిహామీ పథకం సహకారంతో సుమారు 40 మామిడి, సపోటా, కొబ్బరి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ, ఎస్.వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ జోగారావు, నాగరాజు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అధ్యాపకులు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



కవిటి : అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి- కవిటి

మండలం పాత శిలగాంలో ప్రకృతి వ్యవసాయ నిపుణులు గ్రామ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఎంటి తులసయ్య మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందులతో పండిన కూరగాయలతో అనారోగ్యాలు ఏర్పడుతున్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రతి కుటుంబం పెరటితోటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఎటిఎం మోడల్ పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు ఆకుకూరల్లో తోటకూర, గోంగూర, పాలకూర, మెంతికూర, కొత్తిమీర, కూరగాయల్లో బెండ, గోరుచిక్కుడు, బీర, ఆనప, కాకర, ముల్లంగి, క్యారెట్ విత్తనాలను పంపిణీ చేశారు. సమావేశంలో ఐసిఆర్‌పి సంతోషి, లీడ్ ఫార్మర్ జయ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో అంతర పంటల సాగు

రణస్థలం: మండలంలోని రణస్థలంలో మొక్కజొన్నలో అంతర పంటలసాగు ఆదాయం బాగు అనే నినాదంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సువ్వాడ సంతోష్ కుమారి అనే రైతుకు ఏ విధంగా పండించాలని నార్త్ కోస్టల్



రణస్థలం : రైతులకు సూచనలు చేస్తున్న హేమసుందరరావు

రీజనల్ టెక్నికల్ అధికారి హేమ సందరరావు రైతులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఈ విధంగా వేయడం వలన కలుపు నివారణ చేయవచ్చు, అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. పంటల వైవిధ్యత వలన చీడపీడలను నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో నేచురల్ ఫార్మింగ్ మాస్టర్ ట్రైనర్ కంబవు కృష్ణ, యూనిట్ ఇన్‌ఛార్జి కొయ్యన రాంబాబు, సువ్వాడ సంతోష్ కుమారి, గ్రామ కార్యకర్తలు కేలం లక్ష్మి, సువ్వాడ సత్యవతి, గులివెందుల రమణమ్మ, రైతులు పాల్గొన్నారు.